కలియుగడంబాచారి

గుంటూరు, 1921

Record no. 231

Kaliyugaḍambācāri

Guṇṭūru, 1921

Record no. 231

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

కలియుగడంబాచారి / గుంటూరు : శీతారాం అండ్ కో., 1921.

12+ p. ;10 cm.

Library's copy imperfect: all after p.12 wanting.

Record no. 231

Kaliyugaḍambācāri / Guṇṭūru : Śītārāṃ aṃḍ Kō., 1921.

12+ p. ;10 cm.

Library's copy imperfect: all after p.12 wanting.

Record no. 231

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

కలియుగడంబాచారి

బి. కే. స్వామి - రచించినది

కలియుగ జంబా 5008

గ్రంథకర్త :- బి.కె. స్వామి

1471/33

తెవా. 14

— 3

కలియుగడంబాచారి

పబ్లిషర్సు :

సీతారాం అండ్ కో.,

బుక్కు సెల్లర్సు, పబ్లిషర్సు, బయిండర్సు,

తెనాలి, గుంటూరు జిల్లా.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

బి. కే. స్వామిచే ముద్రింపబడియె.

1921.

[వెల 0-0-6.

కలియుగడంబాచారి.

కలియుగమందు సాధారణముగా స్వల్పజ్ఞానముగల ప్రతిమనుజుడు తనకు శక్తిలేకున్నను లోకమును మెప్పించుకొరకై డంబముగానుండుటకై ప్రయత్నముచేయును. అందుచేతనే ప్రపంచమందు చిన్న లోకోక్తి చెప్పబడియున్నది. అదేదన, "యింట్లో యీగలమోత, బయట పల్లకీలమోత" "తినుటకన్నము లేకున్నను మీసాలకు సంపెంగ నూనె" యను చందంబున యీ క్రింద వ్రాయబడిన పద్యము ప్రపంచముయొక్క స్వభావమును తెలుపును.

" వసుధ నసలుకన్న వడ్డీప్రమోదంబు
భార్యకన్న లంజ ప్రాణపదము
లక్షజీతమున్న లంచముత్సాహంబు
కనుగొనంగ ప్రకృతికాలమహిమ॥ "

2

సీ॥ శ్రీహరిచరితంబు జెప్పజాలక కాదు
కాలధర్మముగదా గనగ వినరు
పరనింద జాయగా పాటుపడుటగాదు
కలియుగచారిత్ర దెలుపుమనుచు
పదుగురుమిత్రులు పలుకంగ వారలు
మనసురంజిలజేయ మదిదలంచి
లోకచారిత్రంబు పోకుగా నేకొంత
నష్టకంబులుగాను దుష్టనడత
గీ॥ లెల్ల వివరించినాడ నిందెల్లవిధుల
కవితదోషంబులుండును గాన బుధులు
మెచ్చుటేగాని దూషింపమేలుగాదు
దుష్టులనుటెల్ల మంచికి దూరమరయ ॥

3

"లోకో భిన్నరుచి" యను సామెత ప్రకారము చదువరులకు వీలుగాయుండునట్లుగా సులభశైలిలో వృత్తములరూపకముగా వ్రాసితిమి.

1 శ్రీకరమగు లోకమున్ ♦ చిత్రముగదగాంచగన్
పోకుగాదు చూడగన్ ♦ సోకమగున నెంచగన్
లోకనడతలన్నియున్ ♦ లుబ్ధ జనుల చర్యలున్
కాకి కనుల రీతిగన్ ♦ కాలచర్య గాంచగన్
2 భూమియందు బుట్టడం ♦ భోగియగుచు బొక్కడం
రామస్మరణమానడం ♦ రాత్రిపగలు నేగడం
ప్రేమవిడచి దిరగడం ♦ ప్రీతిగలుగ జేరడం
కామవిధుల సొక్కడం ♦ కాలచర్యగాంచగన్
3 మల్లుపంచ కట్టడం ♦ మంచికోటు వేయడం
వల్లెవాటు వేయడం ♦ వల్లుమరచి తిరగడం

4

యిల్లు భూములమ్మడం ♦ విస్కీ బ్రాంది ద్రాగడం
కల్లలాడి బ్రతుకడం ♦ కాలచర్య గాంచగర్
4 భూమి కుదువబెట్టడం ♦ భోగకాంత కివ్వడం
రామి లేక నేడ్వడం ♦ రాచసభలం దూరడం
కోమలాంగి గెంటడం ♦ కొడుకు నింటదిట్టడం
కామభటులు మొట్టడం ♦ కాలచర్య గాంచగర్
5 దాలయెందు వైరముర్ ♦ ధాతలందు క్రోధముర్
న్యాయమన్న కల్లయుర్ ♦ ఆత్మస్తవమె ముఖ్యముర్
ప్రాయమెల్లనెప్పుకుర్ ♦ పాపపనికి సిద్ధముర్
కాయమెపుడు రోగముర్ ♦ కాలచర్య గాంచగర్
6 దారిదుఃఖ మొందడం ♦ వారవలెగూడడం
నోరుగలిగి బ్రతుకడం ♦ యూరువారు నవ్వడం

5

కోరిపేకలాడడం ♦ కుదువనగలు బెట్టడం
ఖర్మమనుచు మిడకడం ♦ కాలచర్యగాంచగర్
7 యిల్లుగుల్లచేయడం ♦ కల్లు రమ్ము ద్రావడం
వ్రెళ్ళుమరచి దిరుగడం ♦ వూరువారు దిట్టడం
చొల్లు ముచ్చులాడడం ♦ పోతులెన్నొ జేయడం
కాళ్లువిసరి దిరగడం ♦ కాలచర్య గాంచగర్
8 సానియింట గుడువడం ♦ చాన నెపుడు దిట్టడం
శేనిడాబు చేయడం ♦ మానమిడచి బ్రతుకడం
గానమెపుడు పాడడం ♦ కంటికింపు గాంచడం
కాని నడత నడువడం ♦ కాలచర్య గాంచగర్
9 దారపుస్తె దీయడం ♦ దానికిచ్చి మ్రొక్కడం
వారువీరు నవ్వడం ♦ పద్దువ్రాసి తేవడం

గారవంబె జూపడం ♦ కన్నవారి తీర్చడం
కొన్ని మాటలాడడం ♦ కాలిచర్య గాంచడం
10 బోడిబుర్ర లందమున్ ♦ బొట్టుమాని తిరగడం
మేడిపండు రీతిగన్ ♦ మిక్కుడంబు వేషమున్
మొండిమాటలాడుచున్ ♦ మూలధనము వాడుచున్
గాడ్దవలెను దిరుగుచున్ ♦ కాలచర్య గాంచగన్
11 తోటవిందు జేయడం ♦ దొడ్డతనమె నెంచడం
మోటతనము చూపడం ♦ ముష్టివేయకుండడం
పాటవినియు మెచ్చడం ♦ పయిని నివ్వకంపడం
కాటకంబె గోరడం ♦ కాలచర్య గాంచగన్
12 ధనికులిండ్ల జేరడం ♦ తన్ను మున్ను దిరుగడం
ఘనులు బిల్వయాగడం ♦ కార్యమునగ నంజడం

మునుపు తిండిమర్వడం ♦ మూర్ఖరుండ మింగడం
కండ్లుపైకి దిరగడం ♦ కాలచర్య గాంచగన్
13 కీర్తిపరులు జూచియున్ ♦ కీడుజేయ నెంచుచున్
నార్తినుండి సభలయం ♦ దనుభవించు నష్టమున్
కీర్తితమకు లేమికిం ♦ కేరడంబె నొందుచున్
కర్తలెవరు నెంచగన్ ♦ కాలచర్య గాంచగన్
14 జాగుసృష్టి చేయుడం ♦ బాబుడబ్బు లాగడం
ఆపకొద్ది త్రాపడం ♦ నవరె నీటు మెక్కడం
గూబుముసుగు వేయుడం ♦ కోర్టుబంటు పట్టడం
కబ్బమిచ్చు తండ్రియున్ ♦ కాలిచర్య గాంచగన్
15 కలిమిగలుగు వారలం ♦ బిలచి చేరదీయుడం
పలువిధాల చెప్పడం ♦ పయిడి సొమ్ములాగడం

8

తలుపుమూసి వ్రాయడం ♦ తప్పునోట్లు వ్రాయడం
కలిపి పేకలాడడం ♦ కాలచర్య గాంచగా
16 నోరుగల్గి దిరుగడం ♦ వైరిజనుల గొట్టడం
పేరుదెలియ కోర్టులన్ ♦ పేరుబెట్టి పిల్వడం
వాదు వీరు జేరడం ♦ వాదుదీర్చి ద్రావడం
కార్యమెల్ల దీరడం ♦ కాలచర్యగాంచగా
17 భిక్షమెత్తి పుత్సవం ♦ దీక్షబట్టి జేయగా
లక్షలాది ధనికులా ♦ కక్షకొద్ది లాగడం
భక్షణంబు జేయగా ♦ పరులకొంప దీయడం
కక్షవిడచి దిరుగడం ♦ కాలచర్యగాంచగా
18 ఇష్టమిచ్చినట్టుగా ♦ యింటివనిత పెత్తనం
నొష్టబొట్టు మానడం ♦ నోరుగలిగి బ్రతుకడం

9

నిష్ట సభల జేరడం ♦ నీతులెన్ని జెప్పడం
కష్టపనుట మానడం ♦ కాలచర్యగాంచగా
19 మగనిలోపు జేయడం ♦ తగవులెన్ని దీర్చడం
పగలు నిద్రపోవడం ♦ పరువుదప్పి యాటలం
వగలు జూడబోవడం ♦ పరులుజూచి నవ్వడం
కాగుచున్న పాలనా ♦ కాల చర్యగాంచగా
20 ఇంటసతినివీడడం ♦ వీధివనితగూడడం
పంటభూములమ్మడం ♦ మంచమెక్కి-మూల్గడం
సాటిలేనిబాధలా ♦ చాలనిందనొందుచూ
కాటికేగజూచుటా ♦ కాలచర్యగాంచగా
21 కోర్టులందుజేరడం ♦ గోడుగులానినిల్వడం
పార్టిదార్లగొట్టడం ♦ పాడుపొట్టనింపడం

కోర్టుచెంత కాఫియుర్ ♦ కూడు లేకనిద్దనల్
గరటితోడమింగడం ♦ కాలచర్యగాంచగర్

22 పరులచెంత మెప్పులుర్ ♦ పలు[illegible]చాటుదెప్పులర్
కరుపుదీరతప్పులర్ ♦ ఖర్మ[illegible]జేయుచుర్
పొరుగుపత్సనుండినర్ ♦ పొ[illegible]లార్ప నెంచుచుర్
కారణంబె బుద్ధియుర్ ♦ కాల[illegible]మాడగర్

23 చెంత జేరిగొప్పగర్ ♦ వింత[illegible]జెప్పినర్
చింతలేక సొమ్ములర్ ♦ చేతికిచ్చి[illegible]పుచుర్
కొంతధనముకోరియుర్ ♦ కొ[illegible]దరుగవారలర్
కాంతనగలు దెమ్మనుర్ ♦ కాలచ[illegible]గాంచగర్

24 ఇట్టినడతలన్నియుర్ ♦ పట్టుదల[illegible]పౌరులుర్
గట్టిసభలు జేయుచుర్ ♦ కానిపనులుమాన్పుచుర్

11

వట్టిమాటగాదిలర్ ♦ వైరమనక నందరుర్
కట్టుబాటు జేయగర్ ♦ కాలచర్యగాంచగర్

25 తనివిదీర చదువుచుర్ ♦ తండ్రితాత పెద్దలర్
ఘనతనిల్పగోరుచుర్ ♦ కానిపనులుమానుచుర్
వినయమెప్పు డెంచుచుర్ ♦ విశ్వమనుచు దెలియుచుర్
ఘనతిసాటి లేదిలర్ ♦ కాలచర్యగాంచగర్।

డాంబికులయొక్క నడవడికలు పైన నుదహరించినమాదిరిగా యున్నను వారిబుద్ధికుశలత యీ క్రింద నుదహరించిన చమత్కార రూపకముగా నుండును.

26 సీ. నారీలలామ నీ ♦ పేరేమి చెపుమన్న
దమిమీఱ నెడమనే ♦ త్రేమునుజూపె

మత్తేభయాన నీ ♦ మగనిపేరేమన్న
దనచేతి జీర్ణవ ♦ స్త్రంబుజూపె
వెలది నీకేమైన ♦ బిడ్డలా చెపుమన్న
గరము ప్పు మింటిచు ♦ క్కలనుచూపె
కుటికులంతల నీదు ♦ కులమునామంబన్న
బంజరంబుననున్న ♦ పక్షిజూపె
ప్రభువు మీకెవ్వరన్న గో ♦ పకునిజూపె
ధవునివ్యాపారమేమన్న ♦ దండమిడిరే
చతురమతులార యాప్రౌఢ ♦ జాణతనము
దెలిసికొనరయ్య డాంబిక ♦ చరితములను ॥

చదువరులారా! పైన వ్రాయబడిన మాదిరిగా తాము ఎప్పుడును నడచుకొనక సర్వేశునియందు మీమనస్సును నిలిపి యీ క్రింద

END OF
TITLE